సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం । 3 । మార్చి । 2024



వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం
వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచే యాలని వైఎస్సార్‌సీపీ అరకు నియోజకవర్గ పరిశీలకురాలు శోభ హైమావతి అన్నారు.
IIలో



చుక్కల జింకకు గాయాలు
మోతుగూడెం ఏపీ జెన్‌కో అపార్ట్‌మెంట్ వద్ద కుక్కల దాడిలో గాయపడిన చుక్కల జింకకు అటవీఅధికారులు వైద్యం అందించారు.
IIలో



మత సామరస్యం పాటించాలి
మత సామరస్యాన్ని పాటించాలని ఇస్లామ్ బోధిస్తుందని జమాతే ఇస్లామ్ రాష్ట్ర అధ్యక్షుడు జనాబ్ మహ్మద్ రఫీక్ అన్నారు.
IIలో

వైద్య విద్యకు ముస్తాబు

పాడేరు సర్వజన ఆస్పత్రిని త్వరలో జాతీయ మెడికల్ కౌన్సిల్ అధికారుల బృందం సందర్శించనుంది. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇక్కడి వైద్య కళాశాల నిర్మాణ పనులు పూర్తయ్యేసరికి మరో ఏడాది గడువు పట్టే అవకాశం ఉన్నందున సర్వ జన ఆస్పత్రిని 420 పడకలతో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. ఇక్కడ సౌకర్యాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం వైద్య విద్యకు జాతీయ మెడికల్ కౌన్సిల్ క్లియరెన్సు ఇస్తుందని సంబంధిత అధికారవర్గాలు తెలిపాయి.



వంద పడకలు ఏర్పాటుచేసిన తల్లీపిల్ల ఆస్పత్రి

- జిల్లా సర్వజన ఆస్పత్రిలో వైద్య విద్య బోధన
- ఈనెలలో సందర్శించనున్న జాతీయ మెడికల్ కౌన్సిల్ బృందం
- పరిశీలన అనంతరం క్లియరెన్సు
- కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దిన అధికారులు
- పూర్తిస్థాయిలో వైద్య నిపుణులు, సిబ్బంది నియామకం
- 420 పడకలు ఏర్పాటు
- రోగులకు ఉన్నత సేవలు



జిల్లా సర్వజన ఆస్పత్రిలో కార్పొరేట్‌ను తలపించేలా సిద్ధం చేసిన పడకలు



కార్పొరేట్‌ను తలపిస్తున్న పాడేరులోని జిల్లా సర్వజన ఆస్పత్రి

సాక్షి,పాడేరు: జిల్లా కేంద్రం పాడేరులోని వైద్య విదాన పరిషత్ ఆస్పత్రిని ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌లోకి విలీనం చేయడంతో జిల్లా సర్వజన ఆస్పత్రిగా పూర్తిస్థాయి సౌకర్యాలతో రూపుదిద్దుకుంటోంది. జిల్లా ప్రజలకు సత్వరమే ఉన్నత వైద్య సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. ఇప్పటికే జిల్లా ఆస్పత్రిలో వైద్యనిపుణులు చేరడంతో రోగులకు మెరుగైన ఉన్నత వైద్య సేవలు అందుతుండటంతో రిఫర్ కేసులు తగ్గాయి.

ముందస్తుగా జిల్లా ఆస్పత్రి అభివృద్ధి
గతేడాది నవంబర్‌లో రూ.4కోట్లతో జిల్లా సర్వజన ఆస్పత్రితోపాటు పాత ఆస్పత్రిలోని తల్లీపిల్లల ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పాడేరులో రూ.500 కోట్లతో చేపట్టిన వైద్య కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి కావడానికి మరో ఏడాది వ్యవధి పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 420 పడకలతో ప్రస్తుతం ఉన్న జిల్లా ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తోంది.

పడకల కేటాయింపు ఇలా..
జిల్లా సర్వజన ఆస్పత్రిలో 320, తల్లీపిల్ల ఆస్పత్రిలో 100 పడకలు ఇప్పటికే సిద్ధమయ్యాయి. వీటిలో జనరల్ మెడిషన్‌కు 100,చర్మవ్యాధుల విభాగానికి 10, మానసిక వ్యాధులకు 10, శస్త్రచికిత్సలకు 100, ఎముకల విభాగానికి 40, చెవి, ముక్కు, గొంతు విభాగానికి 20, నేత్ర విభాగానికి 20, ఐసీయూకు 20 పడకలను కేటాయించారు. తల్లీపిల్ల ఆస్పత్రిలోని వంద పడకల్లో 50 గైనిక్ విభాగానికి మిగతా 50 పడకలను చిన్న పిల్లల విభాగానికి కేటాయించారు. ఈ రెండు ఆస్పత్రుల్లో ఆపరేషన్ థియేటర్లు, పడకలను అధునాతన సౌకర్యాలతో తీర్చిదిద్దారు.

వైద్య నిపుణులు, సిబ్బంది పోస్టుల భర్తీ..
జిల్లా సర్వజన ఆస్పత్రిలో వైద్యనిపుణుల పోస్టుల భర్తీపై వైద్య ఆరోగ్యశాఖ దృష్టి పెట్టింది. దీనిలో భాగంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ 79 వైద్య నిపుణుల పోస్టులను భర్తీ చేయగా ఇప్పటికే 31 మంది విధుల్లో చేరారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో 34విభాగాల్లో 256 పారామెడికల్, మినిస్టీరియల్ ఉద్యోగాలకు తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల అయింది. నెలాఖరుకు పోస్టులు భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలతాదేవి తెలిపారు.

సందర్శించనున్న మెడికల్ కౌన్సిల్ బృందం
జిల్లా సర్వజన ఆస్పత్రిని ఈనెలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ అధికారుల బృందం సందర్శించనుంది. ఇక్కడి ఆస్పత్రిలోని సౌకర్యాలు, వైద్య నిపుణులు, వివిధ కేటగిరీల్లో సిబ్బంది నియామకాన్ని సమగ్రంగా పరిశీలించిన తరువాత మెడికల్ కళాశాలలో వైద్య విద్యకు జాతీయ మెడికల్ కౌన్సిల్ అనుమతులు జారీ చేస్తుందని సంబంధిత అధికారవర్గాలు తెలిపాయి.

పూర్తిస్థాయిలో ఆధునిక సౌకర్యాలు



ప్రభుత్వ ఆదేశాల మేరకు డీఎంఈలో విలీనం అవడంతో జిల్లా సర్వజన ఆస్పత్రిలో 420 పడకలు రోగులకు అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్ ఆస్పత్రికి దీటుగా ఏపీఎంఎస్ఐడీసీ అభివృద్ధి చేసింది. వైద్యనిపుణులు అందుబాటులో ఉన్నారు. శస్త్రచికిత్సలు ఇక్కడే జరుగుతున్నాయి.కేజీహెచ్‌కు రిఫర్ కేసులు తగ్గించాం .జాతీయ మెడికల్ కౌన్సిల్ పరిశీలనకు ఆస్పత్రిని సిద్ధం చేశాం.

– డాక్టర్ విశ్వామిత్ర, సూపరింటెండెంట్, జిల్లా సర్వజన ఆస్పత్రి, పాడేరు

గిడ్డి ఈశ్వరికి ఝలక్

సాక్షి,పాడేరు: మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి ఝలక్ తగిలింది. వచ్చే ఎన్నికల్లో ఆమెకు టికెట్ ఇవ్వొద్దని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి ఫిర్యాదు అందినట్టు తెలిసింది. ఈ అంశం స్థానికంగా చర్చనీయాంశమైంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు అసెంబ్లీ టీడీపీ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆశిస్తుండటం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడును శ్రీకాకుళం జిల్లాలో శనివారం మాజీ మంత్రి మణికుమారి, కొట్టగుళ్లి సుబ్బారావు, అతని సోదరి పాడేరు సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, టీడీపీ సీనియర్ నాయకులు నాగబ్బాయి, వర్తన పిన్నయ్యదొర, పాడేరు మాజీ ఎంపీపీ వర్తన ముత్యాలమ్మ నేతలు కలిశారు. గిడ్డి ఈశ్వరికి సీటు ఇస్తే సహకరించేది లేదని వారు చెప్పినట్టు సమాచారం. దీంతో పాడేరు టీడీపీలో వర్గ విభేదాలు మరోసారి బయటపడ్డాయి.

న్యూస్‌రీల్

నేడు భద్రాద్రి రాముడి కల్యాణం

వీఆర్‌పురం: శ్రీరామగిరి శ్రీసుందర సీతారామ చంద్రస్వామి వారి దేవస్థాన మండపంలో ఆదివారం నిర్వహించనున్న భద్రాద్రి రాముడి ప్రత్యేక కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు, ఆలయ చైర్మన్ రేవు బాలరాజు తెలిపారు. కొండ దిగువన ఏటా సుందర సీతా రామచంద్రస్వామి వారికి కల్యాణం నిర్వహించే మండపంలోనే భద్రాద్రి రామునికి ప్రత్యేక కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ అని వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కల్యాణాన్ని వీక్షించాలని కోరారు.

పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రతిపాదనలు

- అటవీశాఖ డివిజనల్ అధికారి సూర్యనారాయణ



చింతపల్లి రూరల్: సీలేరులో అత్యాధునిక పరిజ్ఞానంతో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి అటవీశాఖ అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని డివిజనల్ అటవీశాఖ అధికారి సూర్యనారాయణ వెల్లడించారు. స్థానిక డివిజనల్ అటవీశాఖ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును సీలేరు రేంజ్ పరిధిలోని రిజర్వుడు ఫారెస్టులో నిర్మించనున్నారన్నారు. ఈ నిర్మాణానికి సుమారు 215 హెక్టార్ల భూమి అవసరమవుతుందని జెన్‌కో అధికారులు తెలిపారన్నారు. పంప్డ్ స్టోరేజ్ నిర్మాణానికి అవసరమైన భూమిని ఇటీవల సీసీఎఫ్ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారన్నారు. అటవీశాఖ నుంచి అనుమతులు మంజూరు కాగానే జెన్‌కో అధికారులు పనులు ప్రారంభిస్తారని ఆయన వివరించారు.

7న జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

మహారాణిపేట : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు ఈనెల 7న ఉదయం 10 గంటలకు జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈఓ ఎం.పోలినాయుడు తెలిపారు. ఉదయం 10 గంటలకు 2, 5వ స్థాయీ సంఘాల సమావేశాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు 4, 3వ స్థాయీ సంఘాలు, మధ్యాహ్నం 12 గంటలకు 1, 6, 7వ స్థాయీ సంఘాల సమావేశాలు జరుగుతాయని వివరించారు. జిల్లా అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

5న విశాఖలో సీఎం జగన్ పర్యటన

- వైజాగ్ భవిష్యత్‌పై వాణిజ్యవేత్తలతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి
- రాడిసన్ బ్లూలో వైజాగ్ విజన్.. ఫ్యూచర్ విశాఖ పేరుతో సదస్సు
- వి-కన్వెన్షన్‌లో యువతతో ముఖాముఖి
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్



వాణిజ్య, పారిశ్రామికవేత్తలతో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్, కలెక్టర్ మల్లికార్జున

సాక్షి, విశాఖపట్నం: విశాఖ నగరానికి ఉజ్వల భవితను అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 5న విశాఖలో సీఎం పర్యటించనున్నారు. విజన్ వైజాగ్.. ఫ్యూచర్ విశాఖ పేరుతో 5న వివిధ రంగాల వాణిజ్య, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. సీఎం పర్యటన నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వాణిజ్య, వ్యాపారవేత్తలతో శనివారం కలెక్టర్ మల్లికార్జునతో కలసి ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అమర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిశ్రమలు, ఐటీ, సీఐఐ, వివిధ అసోసియేషన్లు, రియల్ ఎస్టేట్, స్కూళ్లు, కళాశాలలు, లాజిస్టిక్స్, ఆస్పత్రులు, పర్యాటకం తదితర రంగాల ప్రముఖులతో సమావేశమవుతారని మంత్రి వివరించారు. విజన్ వైజాగ్.. పేరిట భవిష్యత్‌లో విశాఖ ఎలా ఉండబోతుంది.. రానున్న కాలంలో చేపట్టే కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరిస్తూ.. వాణిజ్య వేత్తలతో చర్చిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 2 వేల మంది వివిధ రంగాలకు చెందిన వాణిజ్య, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్న నేపథ్యంలో సమన్వయ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.జిల్లా అధికారులు, పరిశ్రమలు, ఐటీ, సీఐఐ, వివిధ అసోసియేషన్లు, రియల్ ఎస్టేట్స్, స్కూళ్లు, కాలేజీలు, ఆస్పత్రులు, లాజిస్టిక్స్, టూరిజం తదితర రంగాల వాణిజ్య, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన
సీఎం వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున శనివారం పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఇతర అధికారులతో కలిసి రాడిసన్ బ్లూ హోటల్, వి-కన్వెన్షన్ హాళ్లను పరిశీలించారు. విజన్ వైజాగ్ పేరుతో రాడిసన్ బ్లూ హోటల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు హాజరుకానున్నారని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం పీఎంపాలెంలోని వి-కన్వెన్షన్ హాలుకు చేరుకుని అక్కడ ఏర్పాట్లను గమనించారు. స్కిల్ డెవలప్‌మెంట్, ఉపాధి, సీడాప్ ఆధ్వర్యంలో ఉపాధి పొందిన యువతతో ఇక్కడ సీఎం జగన్ సమావేశమవుతారు. తర్వాత రుషికొండ హరిత రిసార్ట్స్ సమీపంలోని హెలిప్యాడ్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి రాడిసన్ బ్లూ హోటల్, వి- కన్వెన్షన్ హాలుకు ముఖ్యమంత్రి చేరుకునే రూట్ మ్యాప్ గురించి చర్చించారు.

18 నుంచి టెన్త్ పరీక్షలు

- జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు

సాక్షి,పాడేరు: టెన్త్ పరీక్షలు ఈనెల 18 నుంచి 30 వరకుజరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజు పరీక్ష ఉదయం 9.30గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1, 19న సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీషు, 22న గణితం, 23న ఫిజికల్ సైన్స్, 26న బయలాజికల్ సైన్స్, 27న సోషల్ , 28న ఫస్ట్ లాంగ్వేజి పేపర్ 2, ఎస్ఎస్‌సీ ఒకేషనల్ కోర్సు పరీక్ష 30న జరుగుతాయని ఆయన తెలిపారు.

నేడు పల్స్‌పోలియో

- 1,23,673 మంది చిన్నారులకు చుక్కల మందు
- జిల్లావ్యాప్తంగా 2,232 కేంద్రాల ఏర్పాటు



ర్యాలీలో డీఎంహెచ్‌వో జమాల్‌బాషా

సాక్షి,పాడేరు: జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. కలెక్టర్ విజయసునీత ఆదివారం స్థానిక జిల్లా ఆస్పత్రిలో చిన్నారులకు పోలియో నివారణ చుక్కల మందును వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. జిల్లాలో ఐదేళ్ల లోపు 1,23,673 మంది చిన్నారులను చుక్కల మందు వేసేందుకు 2232 కేంద్రాలను ఏర్పాటుచేశారు. వ్యాక్సినేటర్లు 4464, సూపర్‌వైజర్లు 267 మందిని నియమించారు. జిల్యావాప్తంగా 63 మొబైల్ బూత్‌లు పనిచేస్తాయి. హైరిస్క్, గిరిశిఖర గ్రామాల్లోని పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేసేందుకు శనివారం సాయంత్రమే సిబ్బంది వ్యాక్సిన్‌తో చేరుకున్నారు. అలాగే వారపు సంతలు, కూడళ్లు, బస్టాండ్ పాయింట్లల్లో కూడా 54 ట్రాన్సిట్ కేంద్రాలను ఏర్పాటుచేశారు.

పోలియో చుక్కలు మందు తప్పనిసరి
హుకుంపేట: ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు తప్పనిసరిగా వేయించాలని డీఎంహెచ్‌వో జమాల్‌బాషా అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి నుంచి సంతబజారు వరకు స్థానిక వైద్య సిబ్బంది, ఒకేషనల్ కళాశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆదివారం నిర్వహిస్తున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. వైద్యాధికారి గాయత్రి, విస్తరణ అధికారి కోడా మహేష్ పాల్గొన్నారు.

నేడు అరకు, పాడేరులో వైఎస్సార్‌సీపీ సమావేశాలు

ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అమర్‌నాథ్ రాక

సాక్షి,పాడేరు: జిల్లాలోని అరకులోయ, పాడేరు నియోజకవర్గాల్లోని వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తల సమావేశం ఆదివారం జరగనుంది. ఆ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, పార్టీ డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్‌నాథ్ విచ్చేస్తున్నారు. అరకులోయ, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు రేగం మత్స్యలింగం, మత్స్యరాస విశ్వేశ్వరరాజు తమ నియోజకవర్గాల పార్టీ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. అరకులోయలోని టూరిజంశాఖకు చెందిన గోష్టి ప్రాంగణంలో అరకులోయ నియోజకవర్గ సమావేశం ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు పాడేరు నియోజకవర్గ సమావేశం పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో జరగనుంది. జిల్లా పార్టీ అధ్యక్షుడు,అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అరకు పార్లమెంట్ సమన్వయకర్త, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, జెడ్పీ, జీసీసీ చైర్‌పర్సన్లు జల్లిపల్లి సుభద్ర, డాక్టర్ శోభా స్వాతిరాణి, అరకులోయ, పాడేరు పరిశీలకులు శోభా హైమావతిదేవి, ఫరూఖ్ హాజరవుతున్నారు. అరకులోయ, పాడేరు నియోజకవర్గాల పార్టీ సమావేశాలకు ఎంపీపీలు, జెడ్పీటీసీలు,నామినేటెడ్ పదవుల్లో ఉన్న నేతలు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ జిల్లా, మండల కార్యవర్గాలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులంతా నిర్ణీత సమయానికి హాజరుకావాలని సమన్వయకర్తలు మత్స్యలింగం,విశ్వేశ్వరరాజు కోరారు.

పవర్ కెనాల్‌కు మరమ్మతులు



పవర్ కెనాల్ పనులను పర్యవేక్షిస్తున్న సీఈ శ్రీధర్

మోతుగూడెం : లోయర్ సీలేరు డొంకరాయి పవర్ కెనాల్ మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయి. గత రెండు రోజుల నుంచి ప్లాస్టింగ్, కాంక్రీట్ పనులను సుమారు 20 మంది కాంట్రాక్టర్లు 400 మంది కార్మికులు చేస్తున్నారు. ఆదివారం నుంచి ఉభయ గోదావరి జిల్లాలకు రబీ సీజన్‌కు నీళ్లు వదులుతున్న నేపథ్యంలో ఏపీ జెన్‌కో అధికారులు పనులు వేగవంతం చేస్తున్నారు. స్థానిక చీఫ్ ఇంజనీర్ శ్రీధర్, సివిల్ ఈఈ ప్రశాంత్ కుమార్, డొంకరాయి, మోతుగూడెం సివిల్ అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు.

సార్వత్రిక ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు



సూచనలిస్తున్న అరకు రిటర్నింగ్ అధికారి అభిషేక్

సాక్షి,పాడేరు: రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అరకు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి వి.అభిషేక్ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరకు అసెంబ్లీకి సంబంధించి కేటాయించిన స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ హాళ్లను శనివారం ఆయన పరిశీలించారు. మండలాల వారీగా ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు, అన్ని సౌకర్యాలు, ఫుడ్ కౌంటర్ల ఏర్పాటుపై సూచనలు ఇచ్చారు. డిగ్రీ కళాశాల మైదానంలో పూర్తిగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, పక్కాగా బారికేడ్లు నిర్మించాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది, పొలిటికల్ పార్టీల ఏజెంట్లకు ప్రత్యేకంగా ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ పి.అంబేద్కర్, అరకు తహసీల్దార్ పి.సోమేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ డీఈఈ అనుదీప్ పాల్గొన్నారు.

వెదురు ఉత్పత్తుల తయారీదారులకు ప్రోత్సాహం

- వస్తువులకు మార్కెట్లో మంచి గిరాకీ
- శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ
- అభ్యర్థులకు ఉచిత భోజన వసతి
- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే




గిరిజనులతో మాట్లాడుతున్న పీవో



సుర్లవాడలో వెదురుతో తయారు చేసిన సోపాను పరిశీలిస్తున్న పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: ఏజెన్సీలోని వెదురు ఉత్పత్తులు తయారు చేసే గిరిజనులను ప్రోత్సహిస్తామని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే అన్నారు. మండలంలోని వేములకొండ పంచాయతీ సూర్లవాడ గ్రామంలో వెదురు తయారీ ఉత్పత్తుల కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఏజెన్సీలోని వెదురుతో తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందన్నారు. గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ఉత్పత్తులకు సంబంధించిన శిక్షణకు దరఖాస్తు చేసుకున్న వారికి రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో 30 రోజులపాటు శిక్షణతో పాటు భోజన వసతి కల్పిస్తామన్నారు. ఇందుకు సంబంధించి దరఖాస్తులు కోరినట్టు ఆయన పేర్కొన్నారు. అనంతరం రాకోట గ్రామంలో గిరిజనులతో మాట్లాడారు. గ్రామంలోని తాగునీరు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని పీవోకు గిరిజనులు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట ఏపీడీ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ రామరాజు ఉన్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అల్లూరి సీతారామరాజు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 85209 24191 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాడేరు	రూ. 1,600/-
అరకు వాలీ	రూ. 1,600/-
రంపచోడవరం	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 93981 89034

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

03-03-2024
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

మత సామరస్యాన్ని పాటించాలి

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలోని మసీదు ఆవరణలో ఇస్లామియా ధార్మిక సభను శనివారం నిర్వహించారు. మసీదు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లాం రాష్ట్ర అధ్యక్షుడు జనాబ్ మహ్మద్ రఫిక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మత సామరస్యాన్ని పాటించాలని ఇస్లాం బోధిస్తోందని, అందరూ ఐక్యమత్యంగా జీవించాలన్నారు.అనంతరం పలువురు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, సహనం, సోదరభావాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఆత్మీయ విందు ఏర్పాటుచేశారు. మౌలానాలు అఫ్రోజ్, ఇబ్రహీమ్ పాల్గొన్నారు.

చుక్కల జింకకు గాయాలు

మోతుగూడెం: స్థానిక ఏపీ జెన్‌కో అపార్ట్‌మెంట్ వద్దకు వచ్చిన చుక్కల జింక వీధి కుక్కల దాడిలో గాయపడింది. స్థానికుల సమాచారం మేరకు అటవీశాఖ రేంజర్ నానాజీ తన సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి జింకను కాపాడారు. వెంటనే ఫారెస్ట్ కార్యాలయానికి తరలించి పశువైద్యులతో చికిత్స చేయించారు. అనంతరం లక్కవరం రేంజ్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సత్యనారాయణ, రామ్‌దాస్, వెంకట్ ఉన్నారు.

సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన

చింతపల్లిరూరల్: సికిల్‌సెల్ ఎనీమియాపై గిరిజనులకు అవగాహన అవసరమని కోరుకొండ పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ జగదీష్, డాక్టర్ శివప్రసాద్ అన్నారు. మండలంలో కోరుకొండ పీహెచ్‌సీ పరిధిలో శనివారం సికిల్‌సెల్ రథయాత్ర అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో సుమారు 2800 మందికి సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలు చేశామని, వారిలో ముగ్గురిని పాజిటివ్‌గా గుర్తించినట్టు చెప్పారు. ఎంపీహెచ్‌ఈవో బుల్లిబాబు, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ వీర్రాజు పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
SOCIAL MEDIA ASSOCIATE
Walk-in-Interview
from 11.00 am to 5.00 pm
MVS SILVER PARK
Sampath Vinayaka Temple Road, Vizag.
Ph: 93915 66555

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

- పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో సౌకర్యాలు
- కలెక్టర్ విజయసునీత
- రాజకీయ పార్టీల నేతలతో సమావేశం
- సహకరించాలని సూచన



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయసునీత

సాక్షి,పాడేరు: రానున్న పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ ఎం.విజయ సునీత విజ్ఞప్తి చేశారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పలు రాజకీయ పార్టీల నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో 1021 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వీటిలో ఎటువంటి మార్పు ఉండదని, అయితే 21కేంద్రాల పేరుమార్పును గుర్తించడం జరిగిందన్నారు. ఆ కేంద్రం లోకేషన్ మార్పు లేక అక్కడ అవసరమైన వసతుల కల్పనకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పాడేరు నియోజకవర్గానికి సంబంధించి స్థానిక డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అరకులోయ నియోజకవర్గానికి సంబంధించి అరకులోయ తహసీల్దార్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. రిసెప్షన్, స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్‌లను పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రంపచోడవరం నియోజకవర్గానికి సంబంధించి రంపచోడవరం బాలుర ఆశ్రమ పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. పాడేరులోని తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో రిసెప్షన్, స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసామని ఆమె తెలిపారు.ఆయా కేంద్రాలలోనే అరకు పార్లమెంట్ ఓట్లను కూడా లెక్కిస్తామన్నారు. పోలింగ్, కౌంటింగ్‌కు సంబంధిచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. జనవరి 22వతేదీన ప్రచురించిన తుది జాబితాలో జిల్లాలో 7.61,255మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం జరుగుతున్న సవరణలు, కొత్త ఓటర్ల నమోదు ప్రకారం సోమవారం నాటికి 4వేల వరకు ఓట్లు పెరిగాయన్నారు. మరో 2వేల ఓట్లు చేరే అవకాశం ఉందన్నారు. ఓట్ల తొలగింపునకు సంబంధించి ఎన్నికల కమిషన్ అనుమతి పొందాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల సరళి, నామినేషన్ ప్రక్రియ, ఇతర అంశాలపై వర్క్‌షాప్ నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, పలు రాజకీయ పార్టీల నాయకులు సీదరి మంగ్లన్నదొర, బాలకృష్ణ, సుందరరావు, ఆనందరావు, శివకుమార్, పండన్న, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా



మంపలో ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



మంపలో ఆర్‌బీకే భవనం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పార్టీ నేతలు

- పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి
- ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ

కొయ్యూరు: ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వం అజెండా అని అరకు పార్లమెంట్ సమన్వయకర్త, పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి సూచించారు. శనివారం ఆమె రావణాపల్లి, మంపలో గ్రామ సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్ర భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశారన్నారు. నాటి చంద్రబాబు పాలనకు నేటి జగనన్న పాలనకు మధ్య తేడాను గమనించాలని కోరారు. ఎన్నికలు రానుండడంతో తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు కొత్తగా ఆరు హామీలతో ముందుకు వస్తున్నారని తెలిపారు. అవి అమలు సాధ్యం కాదని తేలినా ప్రజలను వంచించి ఓట్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమం అందించిందన్నారు. చంద్రబాబు పాలనలో అమ్మ ఒడి, రైతుభరోసా, చేయూత లాంటి పథకాలు లేవన్నారు. అనంతరం ఆమె లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలను పంపిణీ చేశారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ వారా నూకరాజు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అన్ని పథకాలను ప్రజలకు అదించిందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీలు అంబటి నూకాలు, అప్పన వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ రాజులమ్మ, డైరెక్టర్ అచ్యుత్, పెదమాకవరం ఎంపీటీసీ మల్లేశ్వరి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్ సుధాకర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సర్పంచ్‌లు లక్ష్మి, రాజకుమారి, త్రినాథ్ పడాల్, శ్రీను, సోమన్నదొర, వైస్ సర్పంచ్ వనం బాబు, నేతలు రాంబాబు,కొండబాబు, వాసు, నాగేంద్ర పాల్గొన్నారు.

చింతపల్లి తహసీల్దార్ బదిలీ

చింతపల్లిరూరల్: చింతపల్లి తహసీల్దార్ సీహెచ్.రాధాకృష్ణను బదిలీచేస్తు ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది.ఈ మేరకు ఆయన శనివారం రిలీవ్ అయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్‌కి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

అరకు అసెంబ్లీ పరిశీలకురాలు శోభ హైమావతి



పెదబయలులో మాట్లాడుతున్న అరకు అసెంబ్లీ పరిశీలకురాలు శోభ హైమావతి

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అందరూ సమన్వయంతో పనిచేయాలని వైఎస్సార్‌సీపీ అరకు నియోజకవర్గ పరిశీలకురాలు శోభ హైమావతి అన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక కార్యాలయంలో శనివారం జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన పార్టీర్ల సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నేతలు, కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై పంచాయితీల వారీగా వివరాలు, అందరి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముంచంగిపుట్టు మండలం వైఎస్సార్‌సీపీకి కంచుకోట అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు జగబంధు, కొండలరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే గిరిజన ప్రాంత అభివృద్ధి

పెదబయలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే గిరిజన ప్రాంతంలో అభివృద్ధి జరిగిందని పార్టీ అరకు నియోజకవర్గ పరిశీలకురాలు శోభ హైమావతి అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఆమె శనివారం విలేకరులతో మాట్లాడారు. గిరిజన ప్రాంతంలో ప్రతీ పేద కుటుంబం నేడు ఆనందంగా ఉంటుందంటే సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలేనని అన్నారు. ప్రతీ కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో నేరుగా సంక్షేమ పథకాలను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపలి సుభద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని అరకు నియోజకవర్గంలో అధిక మెజార్టీతో పార్టీ విజయం తథ్యమన్నారు. అరకులోయలో ఆదివారం జరగనున్న నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్వచ్ఛ భారత్ కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి, నాయకులు నర్సింగ మూర్తి, జగబందు, మండల పార్టీ అధ్యక్షులు ఆనందరావు, వైఎస్ ఎంపీపీ రాజుబాబు, కొండబాబు, సింహాచలం, కనకరాజు, అనంతరావు పాల్గొన్నారు.

ఏజెన్సీని పోలియో రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలి



రంపచోడవరంలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే



పల్స్‌పోలియో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య

రంపచోడవరం: ఏజెన్సీని పోలియో రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని, అయిదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణంలో శనివారం జరిగిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఐదేళ్ల వయస్సు లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించే విధంగా వైద్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ఐటీడీఏ కార్యాలయం నుంచి దేవీపట్నం సెంటర్ వరకు ర్యాలీ సాగింది. వైద్యాధికారులు శిరీష, రాధిక, వినోద్ కుమార్, పవన్, ఎంపీహెచ్‌వో పీటర్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : చింతూరు డివిజన్‌లో నిర్వహించనున్న జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతూరు ఐటీడీఏ పీఓ కావూరి చైతన్య అన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పల్స్‌పోలియో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతూరు డివిజన్‌లో ఉన్న పది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఐదేళ్ల వయస్సులోపు 10,809 మంది పిల్లలు ఉన్నారన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు 379 బూత్‌లను 40 మంది సూపర్‌వైజర్లను ఏర్పాటుచేశామన్నారు. ప్రతీ చిన్నారికి పోలియో చుక్కల మందు అందించేలా చర్యలు చేపట్టమన్నారు, తల్లిదండ్రులు బాధ్యత వహించి పిల్లలకు చుక్కల మందు వేయించి పోలియో మహమ్మారిని పారద్రోలాలని పిలుపునిచ్చారు. పోలియో చుక్కలు వేయడంలో ఎటువంటి అలసత్వం వహించొద్దని వైద్యాధికారులు, సిబ్బందికి ఆయన సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పుల్లయ్య, వైద్యాధికారి ఎస్.ఉదయకుమార్‌రెడ్డి, ఐటీడీఏ ఏపీఓ సుజాత, ఏఓ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్ | సాక్షి

Education

■ Inter Bi.P.C. Pass! Join BPT (Doctor) & B.Sc MLT Courses in Minerva, Prathipadu, Kakinada Dist., Dr. YSRUHS & APSAHP Council. Recognised. ✆ : 73864 86669, 80741 36818 [R-253]

■ అడ్మిషన్స్: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG /B.Tech/M.Tech/MBA/MCA/MS/MBBS/D/B/M ఫార్మసీ, FAST TRACK (ఫెయిల్ స్టూడెంట్) WTS app: PH: 7993080835. [HA-1267]

■ Mohan's Reading Room (New) / Spoken English new batch, PM Palem Ph: 9032667955/ 8309911733 [WB-52414]

DISTANCE EDUCATION

■ పారామెడికల్ ఆల్, సిద్ధ, నేచురోపతి, యోగా పంచకర్మ, యునాని ELe.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫిషరీ, www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 78632 [V- 2407]

■ ఆంధ్రా యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్: BA, B.Com, B.Sc., MA, M.Com., M.Sc., MBA & MCA అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫోన్: 73862 63237, 90590 86040 [V-2415]

Real Estate

FLAT FOR SALE

■ Visalakshi Nagar New 2 BHK North / South Facing 860 Sft with Lift + Car Parking @ 4650 Sft. Ph : 77029 10936, 63024 55349 [V- 786723]

■ 3BHK, 1520 Sft. East facing, Flat for Sale. Green Meadows Apartment Near Fair field Marriott Hotel. NH-5 Marripalem. Ph : 94405 98888 [V- 11767]

■ Brand New Super DLX 3 B/R Flat 1900 Sft N/F 1st Floor 2 Casset A/C in Hall @ MVP Colony Sector-1. Ph : 98485 36092 [V-5462]

■ 3 BHK DLX Flat 1673 Sft N/F, Each Floor One Flat Sound & Sound Layout, Bakkannapalem, Madhurawada. Ph : 98485 36092, 95505 11155 [V-5461]

■ Flats For Sale 2BHK 1050 Sft, East & West Facing Flats, Near Sujatha Nagar, Vepagunta Area. Ph: 99088 51659, 85005 28563 [V- 1783]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ పెందుర్తి మహిళా ప్రాంగణం అఖిలేశ్వరి హాస్పటల్ దగ్గర 2BHK 990 Sft వాస్తు, కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, NE కార్నర్, 40' రోడ్స్, నార్త్, ఈస్ట్ ఫేసింగ్, HDFC లోన్స్. ఫోన్: 92466 28802, 93965 58800 [V- 6388]

■ లంకెలపాలెం RK లేఅవుట్, 2BR, 925 Sft వాస్తు, శాంతి టాలెంట్ స్కూల్ దగ్గర, ఈ నెల ఆఫర్ GST మినహాయింపు, కార్ పార్కింగ్, లిఫ్ట్. HDFC లోన్స్. ఫోన్ : 93965 58800, 92466 28802 [V- 6389]

■ 1065 Sft, 1125 Sft 2BHK P.M pelam last bus stop 1495 Sft Gayatri College back gate Cont: 9440129192, 9908718999 [C-1242743]

HOUSE FOR SALE

■ Door No.44-34-54, Nandagiri Nagar, Akkayyapalem, A3 Storied Building in 217 Sq.yds. Visakhapatnam. Contact Number : 98495 58842 [V- 2932]

■ పెందుర్తి జుత్తాడ & అక్కిరెడ్డిపాలెంలో G+3 (గ్రూప్ హౌస్) N/F, 1200 Sft 30 ఫీట్‌రోడ్ కార్ పార్కింగ్ సి.సి.కెమెరాలు బ్యాంక్‌లోన్ సదుపాయం NH-16 దగ్గరలో. ఫోన్ : 99493 47651, 85229 04114 [V-797170]

■ పెందుర్తి – జుత్తాడలో 100 చ॥గ॥ E/N/Fలో సెల్లార్ + 2 BHK & మెయిన్ రోడ్డును ఆనుకొని S/E - 111, 98 చ॥గ॥లో షాపులు + 2 BHK - ఇల్లులుతో అమ్మకం. ఫోన్: 70750 16888 [V-3034]

■ పెందుర్తి - మారుతి షోరూం వెనుక సాయిపురం లే అవుట్‌లో 125 చ॥గ॥ S/F (1), N/F (2) సెల్లార్ + 2 BHK క్రొత్త ఇల్లులు అమ్మకం. లోన్ సౌకర్యం. ఫోన్ : 99854 49346, 98853 57879 [V-3027]

■ 400 Sq.yds (60x60) House South Facing For Sale at Sujathanagar 300 Meters From BRTS Per Sq.yds : 62000. Cont : 99599 13209, 90003 08662 [V-11703]

■ శృంగవరపుకోట, విజయనగరం జిల్లా, శృంగవరపుకోట పెద్ద వీధిలో 3 అంతస్తుల కొత్త Building ప్రతి అంతస్తు 1000 చ॥అ॥ అమ్మకమునకు కలదు. కాంటాక్ట్ 6300443687 [S-1260545]

LAND FOR SALE

■ 10 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. విజయనగరం జిల్లా, బాడంగి మండలం, కోడూరు గ్రామం. ఫోన్ : 93984 79721, 94403 05444 [V- 2411]

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 6 ఎకరాల భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 63094 13937 [V-1936]

PLOT FOR SALE

■ పరవాడ మండలం, నునపర్తి రోడ్, రావాడ గ్రామంలో 200 గజాలు ఈస్ట్ ఫేసింగ్ వుడా అప్రూవ్డ్ స్థలం అర్జెంటుగా అమ్మకానికి కలదు. ఫోన్ : 99896 01514 [V- 2390]

■ 220 Sq.Yds VUDA Approved Plot For Sale at Gudivada Village, Near Avanthi Engg. College, Tagarapuvalasa. Ph : 92900 76667 [V-2383]

■ 267 Sq. Yrd, East Facing, VUDA, Well Developed Gated Community, Road's Electricity, Parks at Gandi Gundam NH 6 Line just 1 KM. Ph : 81067 14613 [V- 11765]

■ New 1200 Sft. Gated Community Flat 9th Floor, E/F, Swimming pool, Sub House, Zim, 3 Ac's, RO Water, Community Halls at Birla Junction, Highway facing Vizag. Ph : 93337 86999 [V- 3061]

■ విశాఖ సిటీ లిమిట్స్‌లో తక్షణమే ఇల్లు కట్టుకునే వీలుగా అన్ని సదుపాయాలతో చ॥గ॥ 6500/– లకే & సబ్బవరం హైవేపైన ఇంటి స్థలాలు కలవు. ఫోన్ : 89777 57823 [V- 2657]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లేఅవుట్‌లో 40 ft BT రోడ్లు, డ్రైనేజ్, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6500/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96963, 99498 60840 [V-1937]

■ కొత్తవలస నుండి 6KM దూరంలో లక్కుంపేట గ్రామంలో టీనా గార్డెన్స్‌లో లే అవుట్‌లో 173, 176, 363 గజాలు వెస్ట్ ఫేసింగ్‌లో (30 ఫీట్ రోడ్), గజం : 2999/- మాత్రమే. డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 94402 41936, 83281 97290 [V- 797171]

■ GVMC అప్పికొండ బీచ్‌రోడ్డులో 9 లక్షలకే 133 గజాలు 150 ప్లాట్స్ కలవు. దగ్గర్లో ఇలుప్పు, బస్సులు, బజారు అన్ని కలవు. ఫోన్ : 81217 60605 [V-796984]

■ Rushikonda - Bheemili Beach Road Chepaluppada Residential Area 500-1000 Sq.yds. GVMC Limits, VUDA Panchayati Plots. Ph : 88229 09999 [V- 3641]

■ Rusikonda - bheemili Beach Road Nr. Kapuluppada - Chepaluppada 500-1000 Sqyds Rs.13,000/- & VUDA Plot 200 Sqyds Rs. 20,000/- Syd. Ph : 88229 09999 [V- 3625]

RESTAURANT FOR SALE

■ విశాఖపట్నం నగరం నడిమధ్య మంచిగా (రన్నింగ్ కండీషన్‌లో) నడుస్తున్న రెస్టారెంట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 91772 55744, 73862 99555 [V-797133]

■ Pizza Den (Continental) Restaurant For Sale. Only For 7.5 L. 750 Sft, Limited Time, Karasa Main Road, Near Indian Oil Petrol Bunk, NAD. Ph : 63020 12530, 91548 79440 [V- 797196]

TO-LET / WANTED

■ Wanted For Rent Commercial Space or Individual Building for Old Age Home from Maddilapalem to NAD Jn. Contact : 63046 41223 [V- 696]

TO - LET

■ 3 BHK, East Facing, With Car Parking, 2 Lifts, C-Block, Flat : 301, Sri Lakshmi Apartments, Sree Complex, In - Between Medicover and CMR Function Hall, Facing Hiway, Venkojipalem. Ph : 97013 47893 [V- 797130]

■ Office / Commercial 3 BHK, 1500 Sft., Ground Floor HIG-1 A/ 188 Beach Road (Nr.Arch) Sagarnagar. Contact : 90000 39223, 98852 46856 [V- 797197]

■ For Rent: Kakani Nagar Near Vizag Airport 2 Bed Room Air Conditioned, Fully Furnished Apartment 1st Floor, Lift, Rent: 17000 Ph: 9553333528. [HA-1293]

Services

ASTROLOGY

■ ప్రేమ వశీకరణ, పెళ్లి ఆలస్యం, శత్రు బాధ, భార్యా భర్తల సమస్యలు మొదలగు వాటి కొరకు సంప్రదించండి కాళీ మాంత్రికం. ఫోన్ : 83749 42108 [V- 791156]

ALCOHOL

■ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేదిక మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 96528 99899. [HA-899]

BUSINESS OFFER

■ We Provide Best Options For Your Office with Modest Prices and Near to City Center. we are Launching on April- 5. So Interested may Please Visit and Register Now your Office Space M.V.P Colony. Ph : 99853 75785 [V- 786724]

■ రెస్టారెంట్ బిజినెస్ పెట్టాలని ఉందా? ఫ్రాంచైజ్ కొరకు మా వద్ద 4 బ్రాండ్లు ఉన్నాయి. వివరాలకై సంప్రదించండి: 8328433913. [HA-2385]

■ Carvan for Sales and Election champing Lease. For more details. Contact Ph: 76759 50509 / 98858 84213 [B-3088]

MARRIAGE BUREAU

■ మాల క్రిష్టియన్స్, 2nd మ్యాచ్ వయస్సు 33, 5-5H, డిగ్రీ చదివిన వధువుకి వరుడు ఎంప్లాయి కావలెను ✆ : 96769 82230 [R-1151709]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797134]



GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11574]

TOURS & TRAVELS

■ KSN శర్మ టూర్స్ సంపూర్ణ భారతదేశ యాత్ర, ముక్తినాథ్, పశుపతినాథ్, చార్‌ధామ్, మానస సరోవర్, అమర్‌నాథ్, 12 జ్యోతిర్లింగములు, 5 ద్వారకలు బయలుదేరు తేది 26-5-2024 ఆదివారం. గమనిక : వైశాఖ శుద్ధ ఏకాదశి 19-5-24, 20 తేదీలలో నైమిశారణ్యంలో లక్ష వర్తీ వ్రతం కలదు. సంప్ర : 94403 67464 [V- 695]

Wanted

■ బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు డాక్యుమెంట్ కలెక్షన్ మేనేజర్స్, ప్రొసెసింగ్ మేనేజర్స్, బ్రాంచ్ మేనేజర్స్, టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ M/F కావలెను. వయస్సు : 23 సం॥లు లోపు, జీతం : 20K to 30K, భోజనం వసతి కలదు. ఫోన్ : 70956 48206 [V- 786713]

■ ఏన్షియన్స్ కెరీర్ కన్సల్టెన్సీ ఉద్యోగ అవకాశాలు, M/F వయస్సు 18+, ఆకర్షణీయమైన జీతం కలదు. ఆసక్తి వున్న వారు మాత్రమే సంప్ర॥ 8019520131 [G-8693]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 9059663584. [M-1233862]

■ VIPల ఇళ్ళ వద్దనే ఉండి పెద్దవారిని, వృద్ధులను చూసుకొనుటకు సర్టిఫైడ్ నర్సులు, కేర్ టేకర్స్ (M/F), ఆయాలు విజయవాడకి కావలెను. మంచి జీతం + వసతి + భోజనం. ✆ 91608 35559, 98850 25559 [B-709]

■ గాజువాక సనత్‌నగర్‌లో ఇంట్లో ఇద్దరికి ఒక పూట వంట చేయుటకు ఆడమనిషి కావలెను. జీతం : 3,500/-. సంప్రదించండి : 94903 63850 [V- 797195]

■ బోయపాలెం నుండి విశాఖపట్నం సిటీ మరియు తగరపువలస పరిసర ప్రాంతాల్లో వాటర్ క్యాన్లు మరియు బాటిల్స్ వేయుటకు అనుభవం వున్న డ్రైవర్ కావలెను. ఫోన్ : 96031 12323, 77804 60929 [V- 797135]

■ Wanted Experienced Driver for SUV Good Salary Contact : 81471 75176 [V- 11777]

■ Wanted Mother Teachers to Teach for Classes Nur. to 5th (EM) and Receptionist for front Office. Salary : Neg. contact Sri Gayatri Vidyanilayam, Sector-3, MVP Colony. Ph : 91824 11847, 92466 12798 [V- 36516]

■ Wanted (Male / Female) Experienced Marketing Executives, Managers, PROs and Agents, Part time or Full Time. Ph : 93464 10329 [V- 2421]

■ Full / Part time Work డ్వాక్రా గ్రూపు మహిళలకు / వికలాంగులకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి శ్రీ అబ్దుల్ కలాం గారితో అవార్డు పొందిన ఇండియన్ కంపెనీ ప్రొడక్ట్ పెట్టుబడి లేకుండా "సూపర్ మార్కెట్" ఫోన్: 90001 09200 [V- 11882]

■ ఇండిపెండెంట్ బిజినెస్ ఆఫర్ పెట్టుబడి లేదు అద్భుత అవకాశం. పార్ట్ / ఫుల్ టైం వర్క్ చేస్తూ అధిక ఆదాయాన్ని సంపాదించండి, ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును, వ్యాపారస్తులు, రిటైర్డ్ పర్సన్స్, గృహిణులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రొఫెషనల్స్ 18 సం॥ వయస్సు దాటిన ఆసక్తి గలవారు సంప్రదించండి : 80993 66661, 76718 25575 [V- 6420]

■ ఆఫీస్ నందు కంప్యూటర్ వర్క్ చేయుటకు సిస్టమ్ ఆపరేటర్ Female మరియు టెలీకాలర్స్ కావలెను. కార్ డ్రైవర్ Male కావలెను. ఫోన్ : 95536 58888 [V-786731]

■ కొత్తవలస దగ్గర మా డైరి ఫామ్‌లో ఉండి పాలు తీయుటకు, ఆవులు సంరక్షణ చేయుటకు భార్య, భర్తలు కావలెను. ఉచిత గృహం ఇచ్చి నెలకు 18,000/– ఇవ్వబడును. ఫోన్ : 93471 33239 [V-797194]

■ భీమవరం ప్రముఖ ఈవెంట్ నందు ఫుల్‌టైమ్ పనిచేయుటకు వెల్కమ్ గర్ల్స్, కేటరింగ్ గర్ల్స్ కావలెను. Age : 18-28, జీతం : 25,000/- to 30,000/-, రూమ్ & భోజనం సదుపాయం కలదు. ఫోన్ : 90632 85565 [V-775101]

■ Vizagలో 18 సం॥ చరిత్ర కలిగిన కంపెనీ Expansion కొరకు 30 సం॥పై బడిన M/F, House Wives, Rtd Persons, Customer Relationship Managers కావలెను. Sal + Incen కలదు. ఫోన్ : 70139 58349 [V-3032]

■ నూతనంగా ప్రారంభం అయిన మా బ్రాంచ్ అల్లూరి సీతారామరాజు విగ్రహంకి దగ్గర్లో గల ప్రముఖ అగ్రగామి సంస్థలో పనిచేయుటకు సిబ్బంది కావలెను. 1). AGM - M/F, 2). మేనేజర్స్, మేనేజర్ ట్రైనీస్ : M/F, 3). టీమ్ ఇన్‌చార్జ్ స్త్రీలకు మాత్రమే. అర్హత : Govt, PVT, ఇన్సూరెన్స్, మార్కెటింగ్ రంగంలో పనిచేయువారు. వయస్సు : 35, ఆదాయం + ఇతర అలవెన్సులు. ఇంటర్వ్యూలో నిర్ణయించబడును. ఇంటర్వ్యూ : ఈరోజు, రేపు. 99854 61280, 94405 59401 [V-692]

■ Wanted Experience Telecallers for Collections Visakhapatnam. Contact Number : 77805 31213 [V-11855]

■ Fresco Trading Company లో పనిచేయుటకు Executives కావలెను. 12,000 + Incentive. Qlf : Inter +. Cont : 98498 89553 [V-3824]

■ Wanted Social Media Associate Walk-in-Interview From 11 am to 5 pm MVS Silver Park, Sampath Vinayaka Temple Road, Vizag. Ph : 93915 66555 [V-17886]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం స్త్రీ/పు కావలెను. జీతం : 15–25 వేలు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. సంప్ర. 95027 12418, 90306 12463. [M-1233865]

■ NEVEREND ICE POPS కంపెనీకి MALE మార్కెటింగ్ మేనేజర్స్ / ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఏదైనా కంపెనీలో పనిచేసిన అనుభవం గల వారికి, ఆకర్షణీయమైన శాలరీ ఇవ్వబడును. సెల్ : 7348998929. [A-784572]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం+జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843 [B-1239062]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18K. ఫోన్: 9160900024 / 9640400073. [H-793697]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడి సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వాచ్‌మెన్‌లు, భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-13601]

■ అంజన్న హోంకేర్‌లో పెద్దవారికి సేవ చేయుటకు Exp. స్త్రీ/ పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hydలో. ఫోన్: 9966568882, 9963489661 [HA-1304]

■ హైదరాబాద్ నుండి 120 కి.మీ. దూరంలో వ్యవసాయం చేయడానికి * జంటలు (భార్యాభర్తలు) ట్రాక్టర్ / డ్రైవర్స్ & ఎలక్ట్రీషియన్స్ కావలెను. సంప్ర॥ ప్రతి రోజు ఉ॥ 6 - ఉ॥9 గం॥ల వరకు. ఫోన్: 6305762058 [H-787732]

■ కళాసీలు కావలెను. జీతం: 11,000/- భువనేశ్వర్ పెయింట్స్ & హార్డ్‌వేర్ మర్రిపాలెం వైజాగ్. ఫోన్: 9703009555 [HA-31637]

■ Marketing Executive (M) For promoting building material products in Vizag. Qualification : MBA, Attractive Salary + Incentive. Ph: 9160099993 [HA-31638]

■ ప్రముఖ స్కూల్‌లో వర్క్ చేయుటకు డేటా ఎంట్రీ & కంప్యూటర్ ఫ్యాకల్టీ ఎంప్లాయిస్ కావలెను. జీతం: 18,000, విద్యార్హత: ఇంటర్ /డిగ్రీ. సెల్: 63013 32360. [A-1745]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 95736 33520,89197 39694. [M-1167540]

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జీ.ఎస్.టి. అదనం

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.